www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 311 ISSUE : 311 | మంగళవారం, 7 ఏప్రిల్, 2026 TUESDAY, APRIL 7, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00

## దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు బాంబు బెదిరింపులు




2 లో..




ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం..

## ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం

- మే 31వరకు ఇజ్రాయెల్‌కు విమాన సేవలను నిలిపివేస్తూ నిర్ణయం
- ధ్రువీకరించిన ఎయిర్ ఇండియా ఎగ్జిక్యూటివ్

2 లో..



2 లో..

## డెడ్‌లైన్ పొడిగింపు

- పశ్చిమాసియాలో పతాక స్థాయికి యుద్ధ వాతావరణం
- ఇరాన్‌కు విధించిన గడువును పొడిగిస్తూ ట్రంప్ తాజా నిర్ణయం

2 లో..



## ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ

- ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ హతం
- అధికారికంగా ప్రకటించిన ఇరాన్ మీడియా

''ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ అధిపతి.. విద్యావంతుడు, శక్తివంతుడైన మేజర్ జనరల్ మాజిద్ ఖదేమీ.. నేడు (సోమవారం) తెల్లవారుజామున అమెరికన్-జియోనిస్టు శత్రువుల నేరపూరిత ఉగ్రదాడిలో వీరమరణం పొందారు''

\- ఐఆర్‌జీసీ

టెహ్రాన్: ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికన్-జియోనిస్ట్ శత్రువు తెల్లవారుజామున జరిపిన క్రిమినల్ టెర్రరిస్ట్ దాడిలో తమ ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మజీద్ ఖాదేమీ మరణించారని, ఆయన తన ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక వ్యక్తి అని ఐఆర్‌జీసీ వెల్లడించింది. గత ఏడాది జూన్ 12న ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో జనరల్ మమహ్మద్ కజేమీ మరణించడంతో ఆయన స్థానంలో మజీద్ ఖాదేమీ బాధ్యతలు చేపట్టారు.

### 25 మంది మృతి

ఇజ్రాయెల్-అమెరికా సోమవారంనాడు జరిపిన భారీ దాడుల్లో 25మందికి పైగా మరణించారు. ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ పొరుగుదేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు మిగతా 2లో..

# రాక్షసులను రానివ్వం

- ఇప్పుడు ప్రజలంతా స్వేచ్ఛగా బతుకుతున్నారు
- 6 గ్యారెంటీల్లో కొన్ని అమలు.. దశలవారీగా అన్నీ
- తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల నిర్మిస్తాం
- ఈసారి బతుకమ్మ పండుగకు చిలుకపచ్చ చీరలు
- 2029 వరకు మండలాలు, రెవెన్యూ డివిజన్ల మార్పులేదు
- పిప్రి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పిప్రిలో రూ.1,238 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉంటాయి..
- ప్రతిపక్షాలు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శాశ్వత శత్రువులు కాదు
- రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పాలన
- చట్టసభలు, బహిరంగ సభల్లో ప్రతిపక్ష నేతలకూ మాట్లాడే అవకాశం
- మా ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లోనూ నిధులు



ఆదిలాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 6:

''ఆనాడు నిజాం ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ బిడ్డలు రాంజీ గోండు, కుమ్రం భీం గడీలను బద్దలు కొట్టారు. అదే గడ్డపై నుంచి చెబుతున్నా.. మళ్లీ గడీల పాలన రానివ్వం. రాక్షసులను మరోసారి పాలించనివ్వబోం'' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినబూనారు. గత ప్రభుత్వ హయాంలో ఆలుమగలు (భార్యభర్తలు) మాట్లాడుకునే పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. అవి మాట్లాడుకోవడానికే భయపడే రోజులని, కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు పూర్తి స్వేచ్ఛతో బతుకుతున్నారని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో రూ. 1,238 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఆరు గ్యారంటీల్లో కొన్నింటిని అమలు మిగతా 2లో..

### 70 ఏళ్ల కేరళంతో మా 28 నెలల పాలనకు పోలికా?

- విజయన్.. మీరు చెప్పిన గణాంకాలన్నీ బీఆర్ఎస్ హయాంలోనివి
- కాంగ్రెస్ ముఖ్యమంత్రుల కృషిని మీ ఖాతాలో వేసుకోవడం తగదు
- పినరయి వ్యాఖ్యలకు.. 6 పేజీల లేఖతో కౌంటర్

2 లో..



## తస్మాత్ జాగ్రత్త

- బడా కంపెనీలే లక్ష్యంగా వాట్సాప్‌లో కొత్త తరహా మోసం
- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 5:

వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని మిగతా 2లో..

# 9 మంది పోలీసులకు మరణశిక్ష

- తలా రెండు చొప్పున మరణదండనలు
- తమిళనాడులోని సాత్తాన్‌కుళం తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు
- బాధిత కుటుంబానికి ఆ 9 మంది 1.40 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశాలు


చెన్నై, (వార్త వేదిక సూర్య) -ఏప్రిల్ 6:

తమ కస్టడీలో ఉన్న తండ్రి, కొడుకులను పోలీసులు అత్యంత పాశ వికంగా కొట్టి హత్య చేసిన కేసులో తమిళనాడులోని మదురై కోర్టు సం చలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేలిన తొమ్మిది మంది పోలీసు అధికారులకు రెండేసి మరణశిక్షలు విధించింది. అం తేగాక బాధిత కుటుంబసభ్యులకు దోషులైన ఆ పోలీసు మిగతా 2లో..



## ఒక్క రోజులో ఇరాన్‌ను అంతం చేస్తా

- ఆ దేశాన్ని ఒక్క రాత్రిలో ఆక్రమించుకోగలం.. ఆ పని నేటి రాత్రికే జరగొచ్చు
- సంధికి ఒప్పుకోకపోవటం నిరాశపర్చింది.. భారీ మూల్యం తప్పదు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- ఎంతమంది కమాండర్లను చంపినా మా స్థైర్యాన్ని దెబ్బతీయలేరు
- మా సైనికులు మరింత పౌరుషంతో పోరాడుతారు: ఖమేనీ



- శాశ్వత శాంతికి హామీ ఇస్తేనే కాల్పుల విరమణ అన్న ఇరాన్
- పది షరతులతో పాకిస్థాన్ ద్వారా అమెరికాకు సంధి ప్రతిపాదన
- చర్చలంటూనే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు
- ఐఆర్‌జీసీ నిఘా విభాగాధిపతి సహా 25 మంది మృతి
- ఇజ్రాయెల్, అరబ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు

### ఫేస్‌బుక్ ఫ్రెండ్‌తో వెళ్లిపోయిన భార్య

## పోలీసు ఎదుటే చంపిన భర్త

- సదాశివపేటలో ఘటన..

జహీరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 6:

తనను, పిల్లలను వదిలేసి భార్య ప్రియుడితో వెళ్లిపోయిందన్న కోపంతో ఆమెపై కక్ష పెంచుకున్న భర్త.. పోలీసు సమక్షంలోనే ఆమె గొంతు కోసి దారుణంగా చంపేశాడు.. భార్యను వెతికేందుకు కానిస్టేబుల్‌తో కలిసి అతడు కారులో వెళ్లగా.. ప్రియుడితో ఆమె దొరికిపోయింది. దీనికి సంబంధించి స్థానిక ఠాణాలో భార్యాభర్తల మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే భార్య, ఆమె ప్రియుడు, భర్తను మొదట ఫిర్యాదు చేసిన ఠాణాకు కారులో తీసుకొస్తుండగా.. భర్త తన వద్ద దాచుకున్న కత్తితో భార్య గొంతు కోశాడు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంటి వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. జహీరాబాద్, జడ్చర్ల పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ హత్య జరిగినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారు ఏ మాత్రం అప్రమత్తంగా వ్యవహరించినా ఓ ప్రాణం దక్కేదని అంటున్నారు. జహీరాబాద్ సీఐ శివలింగం వివరాల మేరకు.. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం తుమ్మాన్‌పల్లికి చెందిన సిద్ధారెడ్డికి కవిత(30)తో 12 ఏళ్ల కింద వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడున్నారు. జహీరాబాద్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలో సిద్ధారెడ్డి కుటుంబంతో నివాసముంటూ చిరు వ్యాపారం





### తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని రామయ్యను కోరుకున్నా

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

2 లో..

# ప్రేమ పేరుతో వంచన!

- యువతిని నమ్మించి మోసం చేసి వివాహం
- మొదటి రాత్రి స్నేహితులతో కలిసి ఆమెపై సామూహిక లైంగికదాడి
- ఓ ఫ్లాట్, బంగారంతో పాటు యువతి పేరిట పలుచోట్ల లోన్లు తీసుకుని పరారీ
- బాధితురాలి ఫిర్యాదు
- నిందితుల కోసం పోలీసుల గాలింపు

బేగంపేట్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 5:

ప్రేమ పేరుతో ఓ యువతిని నమ్మించి మోసంచేసి వివాహం చేసుకున్నాడు ఆ తర్వాత తన స్నేహితులతో కలిసి మొదటి రాత్రే సదరు యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి తొలుత కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదుకాగా తదుపరి కేసు విచారణ నిమిత్తం బేగంపేట్ పోలీసుస్టేషన్‌కు బదిలీ అయింది. ఇన్‌స్పెక్టర్ సైదులు వివరాల ప్రకారం.. కూకట్‌పల్లిలో నివాసం ఉండే ఓ మహిళకు ఇద్దరు కుమార్తెలు. వారికి ఉన్న భవనంలో ఖాళీగా ఉండే మడిగెను కిరాయి ఇవ్వాలని నో బ్రోకర్ డాట్.కాం వెబ్‌సైట్‌లో పెట్టింది.



దీన్ని గమనించిన ఏపీ, నెల్లూరు ప్రాంతానికి చెందిన షేక్ నవాజ్ (28) తనకు మడిగె అద్దెకు కావాలని తీసుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత ఇంటి ఓనర్ పెద్ద కూతురు (22)ను పరిచయం చేసుకొని ప్రేమిస్తున్నానంటూ నమ్మబలికాడు .. మీరు మా మతం కాదు.. నేనే ప్రేమించను అని ఆ యువతి చెప్పడంతో లేదు నేను కూడా మీ మతంలోకి మారాను అని సర్టిఫికెట్‌లు కూడా చూపించాడు. ఓ రోజు బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లో ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకున్నాను.. మిగతా 2లో..

మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 311 వార్త వేదిక సూర్య || మంగళవారం, 7 ఏప్రిల్, 2026 ||

# రాక్షసులను మళ్లీ రానివ్వం

(మొదటి పేజీ తరువాయి)



చేస్తున్నామని, దేనికైనా కొంత ఓపిక ఉండాలని, దశలవారీగా పథకాలను అమలు చేస్తామని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లు సాధించి మళ్లీ ప్రజా ప్రభుత్వం వస్తుందని భరోసా వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు ఉంటాయని, ప్రతిపక్షాలు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శాశ్వత శత్రువులు కాదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. ''చట్టసభలు, బహిరంగ సభల్లో ప్రతిపక్ష నేతలకూ మాట్లాడే అవకాశం మా ప్రభుత్వం కల్పిస్తోంది. మా ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఈ సంస్కృతి ఉండేదా!?'' అని ఆయన ప్రశ్నించారు. ''ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిప్రి గ్రామం నుంచే పీపుల్స్ మార్చ్‌ను ప్రారంభించారు. ప్రజల గుండెను తడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆనాడు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే మళ్లీ పిప్రి గ్రామానికి వచ్చాం'' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే పుష్కరాల్లోపు బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నది వెంట ఉన్న ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. ఎర్రబస్సు ఎరగని ఆదిలాబాద్ జిల్లాలో వచ్చే జూన్ 2వ తేదీలోపు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ''జిల్లాల సరిహద్దులను మార్చవద్దని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. 2029 మార్చి 31 వరకు మండలాలు, రెవెన్యూ డివిజన్లను మార్పు చేసే అవకాశం లేదు. ఆ తర్వాత కమిషన్ వేసి బోథ్‌తోపాటు ఇతర ప్రాంతాలను రెవెన్యూ డివిజన్‌గా మార్చే అవకాశం ఉంది'' అని హామీ ఇచ్చారు. బతుకమ్మ పండుగకు గతంలో ఆడబిడ్డలకు పాలపిట్ట రంగు చీరలను పంపిణీ చేశామని, వచ్చే పండుగకు చిలుక పచ్చ రంగు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో అంతర్జాతీ య వసతులు, సౌకర్యాలను కల్పిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. పిప్రి బహిరంగ సభ ఏర్పాటు ఆలోచన ముఖ్యమంత్రిదేనని, అది తన ఆలోచన కాదని తెలిపారు. ఈ రాష్ట్రంలో పుట్టడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పీపుల్స్ మా ర్చ్ సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేం దుకే పిప్రి గ్రామానికి మళ్లీ వచ్చామని చెప్పారు. పిప్రి నుంచి ఖమ్మం జిల్లా వరకు 1,400 కి.మీల మేర ప్రజలకు అనేక హామీలు ఇచ్చామని, వాటన్నింటినీ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానవత్వం ఉందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో 5 లక్షల జీవితా బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. తనతోపాటు సీఎం, క్యాబినెట్‌లో ఉన్న వారంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని, పేదల సమస్యలు, బాధలన్నీ తెలుసని అన్నారు.

**70 ఏళ్ల కేరళంతో మా 28 నెలల పాలనకు పోలికా?**

''సుస్థిరాభివృద్ధిలో మాది అగ్రస్థానం.. మీది ఆరో స్థానం'' ..అంటూ కేరళం సీఎం పినరయి విజయన్ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆ ఆరోపణలను లిఖితపూర్వకంగా ఖండిస్తూ... వాస్తవాలు, అధికారిక గణాంకాలతో తిప్పికొట్టారు. విజయన్ చెప్పిన తెలంగాణ గణాంకాలన్నీ 2023-24 సంవత్సరం నాటివని, అవి తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చివరి దశకు సంబంధించినవని సీఎం రేవంత్ గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 28 నెలలు అయ్యిందని, కేరళంలో విజయన్ సర్కారు 120 నెలలుగా అధికారంలో ఉన్నదని.. 70 ఏళ్ల కేరళం ప్రస్థానాన్ని తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు 28 నెలల పాలనతో పోల్చడం... విజయన్ వంటి సీనియర్ లీడర్ స్థాయికి తగదని పేర్కొన్నారు. ఈమేరకు.. ఆరు పేజీల సుదీర్ఘ లేఖను.. తన సంతకంతో సోమవారం విడుదల చేశారు. గత 60 ఏళ్లలో జరిగిన అక్కడి అభివృద్ధికి విజయన్, ఎల్డీఎఫ్ ప్రభుత్వం మాత్రమే కారణమని చెప్పడాన్ని రేవంత్ తప్పుబట్టారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం సాధించిన సమగ్ర, సమ్మిళిత, సంపూర్ణ ప్రగతి గురించి లేఖలో స్పష్టంగా వెల్లడించారు. కేరళంలో పేదరికం రేటు తగ్గడానికి కూడా 60 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాలూ చేసిన కృషి, గల్ఫ్ దేశాల నుంచి వచ్చిన విదేశీ మారక ద్రవ్య ప్రవాహాలే కారణమని స్పష్టం చేశారు. ''తెలంగాణ ఏర్పడి కేవలం 12 సంవత్సరాలే అయ్యింది. అందులోనూ దాదాపు 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు సంయుక్తంగా సృష్టించిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రంలో 5.88 శాతం పేదరికం నమోదు అయింది'' అని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ విజయాలు ఏమిటో యావత్ దేశానికి తెలుసని పేర్కొన్నారు. అక్షరాస్యత విషయంలోనూ పోలిక తెచ్చే ముందు.. రెండు రాష్ట్రాల భౌగోళిక, చారిత్రక నేపథ్యాలను, జనాభాను పరిగణనలోకి తీసుకుని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. కేరళంలో సార్వత్రిక అక్షరాస్యతకు కారణం కేవలం విజయన్ సర్కారు మాత్రమే కారణం కాదన్న విషయం గుర్తెరగాలన్నారు. అలాగే తెలంగాణలో ప్రజారోగ్యానికి సంబంధించి తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ''దశాబ్దాలుగా యూడీఎఫ్, ఎల్డీఎఫ్ ప్రభుత్వాల హయాంలో ఆరోగ్యం, అక్షరాస్యత, పర్యాటక రంగాలలో కేరళం సాధించిన విజయాలను నేను ఎల్లప్పుడూ గుర్తించాను. ఒక సీనియర్ నాయకుడిగా నేను మిమ్మల్ని గౌరవిస్తాను. అందుకే 7న తిరువనంతపురానికి వచ్చి, మా ప్రభుత్వ 28 నెలల విజయాలకు సంబంధించిన సమాచారాన్ని మీకు తెలియజేస్తా. అదే సమయంలో కొన్ని విషయాలను స్పష్టంగా చెబుతున్నా. కేరళంలో మేధో వలసలు, పారిశ్రామిక స్తబ్దత, గల్ఫ్ దేశాల నుంచి వచ్చే డబ్బుతో సంక్షేమ పథకాల రూపకల్పనతో ప్రజలు సతమతమవుతున్నారు. మీరు పదేళ్లుగా అధికారంలో ఉండి, కొత్త పరిష్కారాలు కనుకుంటారని ఆశించారు. మీ రాష్ట్ర ప్రజలు సంక్షేమంతో పాటు అవకాశాలను కూడా సమతుల్యం చేసే ప్రభుత్వాన్ని ఆశిస్తున్నారు. పాత ఎల్డీఎఫ్ నమూనా కంటే కాంగ్రెస్ నమూనాను కోరుకుంటున్నారు. కేరళం ప్రజలు అందమైన మలయాళీ భాషలో నాకు నేర్పిన మాటను, ఇప్పుడు నేను పూర్తి ఆప్యాయతతో మీకు చెబుతున్నాను. ''నీ పో, మోనే విజయన్!''

## డెడ్‌లైన్ పొడిగింపు..

**వాషింగ్టన్ డీసీ:** పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తన గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకు ఇరాన్‌కు సమయం ఇస్తున్నట్లు ఆయన స్పష్టం చేశా రు. గతంలో సోమవారం నాటికి ఒప్పందం కుదుర్చుకోవాలని హెచ్చ రించిన ట్రంప్, ఇప్పుడు ఆ గడువును మరో రోజు పొడిగించారు. ఇరాన్ నుంచి ఆశించిన స్పందన వస్తుందనే ఆశతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు ఇరాన్ స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటా యని ట్రంప్ హెచ్చరించారు. ఈ కీలక సముద్ర మార్గాన్ని స్వేచ్ఛగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. గడువు పొడిగించడం అంటే చర్చల ద్వారా సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఇంకా సజీవంగా ఉందని ట్రంప్ తన ప్రకటన ద్వారా తెలియజెప్పారు. ట్రంప్ ఇచ్చిన ఈ అదనపు సమయాన్ని ఇరాన్ సద్వినియోగం చేసుకుంటుందా? లేదా పశ్చిమాసియాలో మరో సుదీర్ఘ పోరాటానికి నాంది పలకనుందా? అనేది మంగళవారం రాత్రి తేలిపోనుంది. తాజా పరిణామాల నేపథ్యంలో ప్రపంచం మొత్తం ఇప్పుడు వాషింగ్టన్-టెహ్రాన్ వైపు ఆశగా, ఆందోళనగా చూస్తోంది.

## తస్మాత్ జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, తెలిపారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొం దుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. సిస్టమ్ నియం త్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని అన్నారు. సీఈ ఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందే శాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని తెలిపారు. తాము అత్యవసర స మావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తు ండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు.ప్రతి కంపెనీ కూడా ఇటు వంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. వాట్సాప్‌లో పైఅధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థన లను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించు కోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ఫైర్‌వాల్స్ మరి యు యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచా లన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయ డం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. అలాగే బాధితులు http://cybercrime. gov.in పోర్టల్‌లో తమ ఫిర్యాదును వెంటనే నమోదు చేయాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని రామయ్యను కోరుకున్నా

**హుజూరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 6:** హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి రథోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరైయారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి ఆలయం శ్రీరాముడు నడిగాడిన ప్రాంతంగా పేరుగాంచింది.. స్వయంభు దేవాలయం. వందల సంవత్సరాల క్రితం ఈ దేవాలయం కట్టబడింది. ఈ చుట్టుపక్క ప్రాంత ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి సీతారామ కళ్యాణో త్సవం మొదలుపెట్టి రథోత్సవం వరకు గొప్పగా నిర్వహించు కుంటున్నారని అన్నారు. జైశ్రీరామ్ నినాదాలతో ఈ ప్రాంతమంతా దద్దరిల్లుతుంది. ఈ ఆలయాన్ని గొప్పగా నిర్మించుకోవాలని పాత ఆలయంకి సౌకర్యాలు పెంచి గ్రామస్తుల సహకారంతో గొప్ప రథాన్ని నిర్మాణం చేసుకున్నాము. ఈ ఆలయ ప్రాంగణమంతా కొన్ని కోట్ల రూపాయలతో బాగు చేయించాము. వేలాదిమంది ఇక్కడ పెళ్లిళ్లు చేసుకుంటారు. అనేక దైవిక కార్యక్రమాలు జరుపుకునేందుకు వీలుగా.. ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు ఉండాలని రెండు పెద్ద షెడ్లులు నిర్మాణం చేయడం జరిగింది. ఒక మాటలో చెప్పాలంటే ఈ ఆలయంలో నేను ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న కాలంలో గొప్పగా అభివృద్ధి చేశాము. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసుకుందాము. వేలమంది భక్తులు ఇక్కడికి వచ్చేలా చేయడంలో ఇక్కడ ఉన్న యాజమాన్యం తోడ్పాటు అందించాలని కోరుతున్నామ న్నారు. ఈరోజు మొక్కులు చెల్లించుకున్నాము. రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రజలకు మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నామని అన్నారు.

## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం..

**న్యూఢిల్లీ:** ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది. మే 31వరకు ఇజ్రాయెల్‌కు విమాన సేవలను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఎయిర్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ధ్రువీకరించారు. న్యూఢిల్లీ నుంచి టెల్ అవివ్ వెళ్లే విమాన సర్వీసులు మే 31వరకు నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడిం చారు. ఇక, ఎయిర్ ఇండియా తీసుకున్న ఈ నిర్ణయంతో ఇజ్రాయెల్‌లోని దాదాపు 40వేల మంది భారతీయులపై ప్రభావం పడనుంది. వ్యక్తిగత, ఉద్యోగ కారణాలతో అక్కడ పెద్ద సం ఖ్యలో భారతీయులు ఉన్నారు. యుద్ధం నేపథ్యంలో చాలా మంది ఇజ్రాయెల్ విడిచి పెట్టి తమ దేశానికి రావాలని చూస్తున్నారు. ఇ లాంటి సమయంలో ఎయిర్ ఇండియా సర్వీసులు రద్దవటం వారిని ఇబ్బందుల్లో పడేయనుంది. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన ప్రముఖ ఎయిర్ లైన్స్ సంస్థలు ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను రద్దు చేశాయి. ఇజ్రాయెల్‌కు చెందిన కొన్ని సంస్థలు మాత్రమే కఠిన ఆంక్షల మధ్య వివిధ దేశాలకు విమానాలను తిప్పుతున్నాయి. గత జ నవరి నెలలోనే న్యూఢిల్లీ నుంచి టెల్ అవివ్‌కు డైరెక్ట్ ఫ్లైట్ సర్వీ సులను ఎయిర్ ఇండియా మొదలుపెట్టింది. ఇందుకోసం అత్యాధు నికమైన బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమానాన్ని ఉపయోగిస్తోంది. అయితే, ఊహించని విధంగా ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య యు ద్ధం ప్రారంభం అవటంతో మొత్తానికి ఇజ్రాయెల్‌కు వెళ్లే సర్వీసులే రద్దయ్యాయి. శనివారం ఇజ్రాయెల్‌లో భారత రాయబారి జేపీ సింగ్, ఎంబసీ సిబ్బంది ఇజ్రాయెల్‌లో ఉన్న పలువురు భారతీయులతో వర్చువల్ డిస్కషన్ నిర్వహించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ప్రేమ పేరుతో వంచన..

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి చూడాలని చెప్పగా ఆమె వెళ్లింది . అక్కడ ఆమెకు కూల్ డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చి స్పృహ కోల్పోయాక తన స్నేహితులతో కలిసి లైంగికదాడికి పాల్పడ్డాడు. అంతకు ముందు మోయినాబాద్‌లో కూడా ఓ గదిలో కూడా స్నేహితులతో కలిసి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో యువతిని బెదిరించి ఎవరికైన చెబితే కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరించాడు. అటుపై ప్రేమతో పెళ్లి చేసుకోవాలనే నేను ఇవన్నీ చేశాను.. అని నమ్మించి గత యేడాది 28న కూకట్‌పల్లిలో వివాహం చేసుకున్నాడు. అటుపై మొదటి రాత్రి కూడా ఇదే మాదిరిగా మత్తు మందు ఇచ్చి స్నేహితులతో కలిసి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ క్రమం లో సదరు యువతి నుంచి లక్షలాది రూపాయలు, బంగారం కూడా వాడుకున్నట్టు తెలిసింది. ఈ యేడాది జనవరి నుంచి నవాజ్ కనిపించకుండా పోయాడు. దీంతో ఆ యువతి నవాజ్ కోసం తెలుసుకునే క్రమంలో అతనికి గతంలో మూడుసార్లు పెళ్లిళ్లు అయ్యాయని తెలిసింది. దీంతో బాధిత యువతి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. అంతకుముందు బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లో ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడటంతో కేసును బేగంపేట్ పోలీసులకు బదిలీ చేశారు. పోలీసులు నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని సహా పలు రాష్ట్రాలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లోని పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఈ మేరకు అప్రమత్తమైన ఆయా రాష్ట్రాల భద్రతా సిబ్బంది తనిఖీలు ముమ్మరం చేశారు. డాగ్ స్క్వాడ్ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన రామ్‌జాస్ కాలేజ్, మిరాండా హౌస్‌లకు ఇవాళ (సోమవారం) బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన కళాశాలల సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఢిల్లీ పోలీసులు, బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లు క్యాంపస్‌లను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అలాగే ఢిల్లీ మేయర్ కార్యాలయానికి బెదిరింపు ఈ-మెయిల్ అందింది. ఈరోజు మధ్యాహ్నం 2:11 గంటల ప్రాంతంలో ఢిల్లీ మేయర్ రాజా ఇక్బాల్ సింగ్ కార్యాలయాన్ని పేల్చిస్తామని సందేశం పంపడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. చండీగఢ్‌లోని పలు పాఠశాలలు, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలకూ ఈరోజు ఉదయం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. పంజాబ్, హర్యానా సచివాలయాలకు, ఫిరోజ్‌పూర్ జిల్లా కోర్టుకు బెదిరింపు మెయిల్స్ అందాయి. అధికారుల సమాచారంతో భద్రతా బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. అన్ని ప్రదేశాలల్లో బాంబు నిర్వీర్య బృందాలు మోహరించాయి. ముమ్మర తనిఖీలు చేపట్టాయి. అయితే, ఖలిస్థాన్ జాతీయ సైన్యం అని పిలుచుకునే ఓ బృందానికి చెందిన వ్యక్తి ఈ మెయిల్స్ పంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ-మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయో తెలుసుకునేందుకు సైబర్ నిపుణులు ప్రస్తుతం పనిచేస్తున్నారని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

## ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ..

(మొదటి పేజీ తరువాయి)

జరిపింది. ఫిబ్రవరి 28 ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించ డంతో ఆ దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. అనంతరం ఇరాన్ అత్యున్నత భద్రతాధికారి అలీ లారీజాన్ మరణం ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ అయింది. మార్చి 17న నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్, ఆయన కుటుంబ సభ్యు లను అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త బలగాలు మట్టుబెట్టాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్రమైంది. ఈనెల 6లోగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని, లేదంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. గడువు ముగుస్తుండటంతో ఇదే చివరి అవకాశం అంటూ ట్రంప్ మరో రోజు గడువును పొడిగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. సోమవారం ఉదయం జరిగిన ఎయిర్‌స్ట్రైక్స్‌లో ఖదేమీ చనిపోయినట్లు ఐఆర్‌జీసీ ప్రకటించినట్లు తస్నీమ్ న్యూస్ ఏజెన్సీ ఓ ప్రకటన జారీ చేసింది. అయితే ఈ దాడుల విషయమై ఇజ్రాయెల్ వెంటనే స్పందించలేదు. ''ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ అధిపతి.. విద్యావంతుడు, శక్తివంతుడైన మేజర్ జనరల్ మాజిద్ ఖదేమీ.. నేడు (సోమవారం) తెల్లవారుజామున అమెరికన్-జియోనిస్టు శత్రువుల నేరపూరిత ఉగ్రదాడిలో వీరమరణం పొందారు'' అని అని ఐఆర్‌జీసీ తమ టెలిగ్రామ్ ఛానెల్‌లో పోస్టు చేసింది. ఐఆర్‌జీసీ చీఫ్ నేరుగా ఇరాన్ సుప్రీం లీడర్‌కు రిపోర్టు చేస్తారు. సుమారు 50 ఏళ్లపాటు సేవలు అందించిన ఖదేమీ.. గూఢచర్యం, సెక్యూరిటీ సర్వీసుల్లో కీలక పాత్ర పోషించారు. ఖదేమీ మరణం ఐఆర్‌జీసీ వ్యూహాలను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. గత నెలలో ఇరాన్ సెక్యూరిటీ చీఫ్ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరిట ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన ఇజ్రాయెల్, అమెరికా.. ఆ దేశ సుప్రీం నేత ఖమేనీతోపాటు పెద్ద సంఖ్యలో అత్యున్నత అధికారులను హతమార్చాయి. ఐఆర్‌జీసీ చీఫ్ మహ్మద్ పక్‌పౌర్, బసిజ్ ఫోర్స్ చీఫ్ ఘోలంరెజా సోలెమనీ, రక్షణ మంత్రి అజీజ్ నసిర్‌జాదేహ్ తదితరులు అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీని సైతం హతమారుస్తామని ఇజ్రాయెల్, అమెరికా సైన్యాలు ప్రకటించాయి. సోమవారం ఉదయం ఇరాన్‌లోని ఎస్లాంషార్ ప్రాంతంలో జరిగిన వైమానిక దాడుల్లో 13 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఫేస్‌బుక్ ఫ్రెండ్‌తో వెళ్లిపోయిన భార్య
# పోలీసు ఎదుటే చంపిన భర్త

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నాడు. కవిత ఇంట్లోనే టైలరింగ్ పని చేస్తుండేది. అయితే కవితకు ఫేస్‌బుక్‌లో పవన్‌కుమార్‌రెడ్డితో కొన్నాళ్ల కింద పరిచయం ఏర్పడింది. దీంతో గత నెల 27న పవన్‌తో కలిసి ఆమె మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలోనే సిద్ధారెడ్డి గత నెల 30న జహీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు.. కవిత జడ్చర్లలో ప్రియుడు పవన్‌తో ఉన్నట్లు గుర్తించారు. ఆమెను తిరిగి తీసుకు వచ్చేందుకు పోలీసులతో పాటు సిద్ధారెడ్డి కూడా సోమవారం కారులో జడ్చర్లకు వెళ్లాడు. భార్య, ఆమె ప్రియుడు, సిద్ధారెడ్డి కారులో వెనక సీట్లో కూర్చోగా.. ముందు సీట్లో ఓ కానిస్టేబుల్, డ్రైవర్ ఉన్నారు. అయితే కారు నందికంది దగ్గరకు రాగానే అప్పటికే తన వద్ద ఉన్న కత్తితో సిద్ధారెడ్డి భార్య గొంతు కోశాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను వెంటనే సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు నిందితుడైన సిద్ధారెడ్డిని రిమాండ్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జహీరాబాద్ పోలీసులు వివరించారు. తల్లి హత్యకు గురి కావడం.. తండ్రి జైలుకు వెళ్లడంతో వారి ఇద్దరు పిల్లలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

# ఒక్క రోజులో ఇరాన్‌ను అంతం చేస్తా

**వాషింగ్టన్/ టెహ్రాన్, ఏప్రిల్ 6:** ఎన్ని డెడ్‌లైన్‌లు విధించినా ఇరాన్ కాల్పుల విరమణకు ఒప్పుకోకపోవటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ దిగిరాకపోతే ఒక్కరాత్రిలో ఆ దేశాన్ని పూర్తిగా ఆక్రమించుకోగలమని, ఒక్క రోజులో పూర్తిగా నాశనం చేయగలమని హెచ్చరించారు. ఆ పని మంగళవారం రాత్రే జరగొచ్చని అన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణకు ఇరాన్ నిరాకరించిన తర్వాత సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోవటం నన్ను నిరాశపర్చింది. ఇక ఆ దేశం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఒక్క రాత్రిలో ఇరాన్ మొత్తాన్ని ఆక్రమించుకోగలం.. నాశనం చేయగలం.

ఆ పని రేపు (మంగళవారం) రాత్రికే జరగొచ్చు' అని తెలిపారు. ఇరాన్‌లో తమ వైమానికదళం సైనికుడు చిక్కుకుపోయిన విషయాన్ని తన ప్రభుత్వంలోని ఒక ద్రోహి ఇరాన్‌కు తెలిపాడని, అతడిని అరెస్టు చేసి జైలుకు పంపుతామని ప్రకటించారు. ఇరాన్‌లో కూలిన ఎఫ్-15ఈ విమానం పైలట్ కోసం 21 విమానాలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టగా, ఎయిర్‌మెన్ కోసం ఏకంగా 155 యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, ట్యాంకర్ విమానాలతో గాలింపు నిర్వహించినట్లు తెలిపారు. తమ విమానాలు శత్రువు చేతికి చిక్కకూడదనే రెండింటిని పేల్చివేసినట్లు చెప్పారు.

# 9 మంది పోలీసులకు మరణశిక్ష

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు 1.40 కోట్ల నష్టపరిహారం కింద చెల్లించా లని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి జి.ముత్తుకుమరన్ సోమవారం తీర్పు ఇచ్చారు. ఇది అరుదైన కేసుల్లోనే అత్యంత అరుదైన కేసు అని ఈ సందర్భంగా జడ్జి వ్యాఖ్యానించారు. శాంతిభ ద్రతలను రక్షించాల్సిన పోలీసులే చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఏవిధమైన నేరచరిత్ర లేని తండ్రీ కొడుకులు జయరాజ్ (58), బెనిక్స్ (31)లను పోలీసులు కస్టడీలో దారుణంగా కొట్టారని చెప్పారు. సెక్షన్ 342, 195, 211, 218, 302 రెడ్‌విత్ 109, 34 ఐపీసీ సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో మొత్తం 9మంది పోలీసు అధికారులను దోషులుగా తేలుస్తూ మార్చి 23న కోర్టు తీర్పు చెప్పింది. తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా సాత్తాన్‌కుళంలో 2020 జూన్ 19న తండ్రీ కొడుకులు జయరాజ్, బెనిక్స్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వాళ్లు చేసిన తప్పేమిటంటే.. కొవిడ్ సమయంలో అనుమతించిన లాక్ డౌన్ నిబంధనలను మించి వారి సెల్‌ఫోన్‌ల షాప్ తెరిచి ఉంచడమే. తండ్రీ కొడుకులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ పేరుతో వారిని రాత్రం తా లాకప్‌లో ఉంచి పాశవికంగా కొట్టారు. దీంతో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ మరునాడు కోవిల్‌పట్టి సబ్‌జైలులో పెట్టారు. స్పృహలేని స్థితిలో ఉన్న ఆ ఇద్దరినీ జూన్ 22వ తేదీన కోవిల్‌పట్టి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అదే రోజు బెనిక్స్, 23వ తేదీన జయరాజ్ కన్నుమూశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసుల దారుణకాండను ప్రజలంతా ఖండించారు. వాణిజ్య సం ఘాలు నిరసనలు, ఆందోళనలు చేపట్టాయి. ఈ నేపథ్యం లో 10 మంది పోలీసులపై కేసు నమోదైంది. ఈ అంశాన్ని మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ సుమోటోగా తీసుకుంది. కేసులో ప్రాథమిక సమాచారం మేరకు పోలీసులపై హత్యా నేరం మోపడానికి తగిన ఆధారాలు ఉన్నాయని సుమోటో విచారణ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసుకు సంబంధించిన ఆధారాలు కూడా చెరిపేయడానికి పోలీసులు ప్రయత్నించారని చెప్పింది. తక్షణం కేసు దర్యాప్తును చేపట్టాలని డీఎస్పీని, సీబీసీఐడీని కోర్టు ఆదేశించింది. ఆ తర్వాత దర్యాప్తు సక్రమంగా జరగడానికి కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించింది. ఈ వ్యవహారంలో దర్యాప్తు చేపట్టిన సీబీఐ... పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణన్, రఘుగణేశ్, పాల్‌దురై, హెడ్ కాని స్టేబుల్ మురుగన్, కానిస్టేబుళ్లు ముత్తురాజా, చెల్లదురై, థామస్ ఫ్రాన్సిస్, వెయిల్‌ముత్తు, సామిదురైలను అదే ఏడాది చివరలో అరెస్టు చేసి, మదురై కేంద్ర కారాగారానికి తరలించింది. అనంతరం ఎస్సై పాల్‌దురై కరోనాతో జైల్లో నే మృతిచెందాడు. హైకోర్టు పర్యవేక్షణలో సాగిన ఈ కేసు విచారణలో 1,500 పేజీలతో కూడిన చార్జిషీటును సీబీఐ దాఖలు చేసింది. బాధితుల ఒంటిపై ఉన్న గాయాలు దారుణంగా ఉన్నాయని తీర్పు పాఠం చదివిన సందర్భంగా జడ్జి పేర్కొన్నారు. అవి సహజమైనవి కావన్నారు. ఆ గాయాలతోనే వారు మృతి చెందారని స్పష్టం చేశారు. ఆ గాయాలు బాధితులే స్వయంగా చేసుకున్నారన్న వాదనను జడ్జి నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. మళ్లీ మళ్లీ కొట్టడం వల్లే అంత ఘోరంగా గాయాలు అయ్యాయని పోస్టుమార్టం నివేదిక వెల్లడించినట్లు చెప్పారు. జయరాజ్ గుండె సంబం ధిత రోగి అయినా కూడా ఆయన మృతికి ఆ జబ్బు కార ణం కాదని, పోలీసులు పదేపదే చితకబాదడమే కారణమ ని జడ్జి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జడ్జి తీవ్రంగా స్పం దించారు. ''ఇది సాధారణ నేరం కాదు. కేవలం చిన్నపాటి నిబంధనలు ఉల్లంఘించారన్న ఏకైక కారణంతో, నిరాయు ధులైన ఆ ఇద్దరినీ ఒక రాత్రంగా పోలీసు స్టేషన్‌లో ఉంచి, బట్టలూడదీసి విచక్షణారహితంగా, పైశాచికంగా దాడి చేశారు. కక్ష సాధింపు చర్యగా ఈ ఘటన కనిపిస్తోంది. తం డ్రీకొడుకులకు పెట్టిన చిత్రహింసల గురించి చదువుతుం టే తీవ్ర దిగ్భ్రాంతికలుగుతోంది. స్టేషన్‌లో రాత్రి 7.40 నుంచి మరునాడు వేకువజామున 3 గంటల వరకు లాఠీ లతో తీవ్రంగా కొట్టినట్లు తేలింది. లాకప్ గోడలకు రక్తపు చారలు అంటిఉన్నాయంటే పరిస్థితి గ్రహించవచ్చు.



# ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

చౌటుప్పల్ ఏప్రిల్ 6 వార్తా వేదిక సూర్య

భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పతాకం మున్సిపల్ కార్యాలయంలో ఎగురవేశారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పార్టీ స్థాపించి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు దిండు భాస్కర్ 2వ వార్డ్ కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య 6 వ కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి 18వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి కాసుల వెంకటేశం గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య యాదవ్ గోషిక పురుషోత్తం వరగంటి భాను ప్రకాష్ వంగాల రాము గుండెబోయిన వేణు బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి మార్గం స్వామి కాసోజు కనకాచారి గోషిక ధనుంజయ గోశిక భావన ఋషి మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

చౌటుప్పల్ ఏప్రిల్ 6 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మున్సిపాలిటీలో రోడ్డు పనులు నత్తనడకన నడుస్తుండడం వల్ల చౌటుప్పల్ వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని రోడ్డు ఫ్లై ఓవర్ పనులను స్థానిక సిపిఐ నాయకులతో కలిసి బస్టాండ్ ముందు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులు త్వరగా అయ్యేవిధంగా చూడాలని కోరారు. రోడ్డు పనులు జాప్యం కావడం వల్ల ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పూర్తిచేసే విధంగా మాట్లాడుతానన్నారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి ఉడత రామలింగం కొండూరు వెంకటేష్ టంగుటూరి రాములు బద్దుల సుధాకర్ దాసరి మనోహర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చౌటుప్పల్ ఏప్రిల్ 6 వార్తా వేదిక సూర్య



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం క్యాంప్ ఆఫీస్‌లో సోమవారం మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్లి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ హాజరయ్యారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వరి సాయిలు, బద్రి గాలయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతల సాయిలు మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఓబిసి అధ్యక్షులు ఆవుల యేసు ఉడుగు రమేష్, కళ్లెం దయాకర్ రెడ్డి బండమీద వెంకటేష్ రావుల స్వామి, ఉదరి నరసింహ దొనకొండ కృష్ణ మదన్ గోపాల్, యూసఫ్, కొండూరు ధర్మేందర్ గౌడ్, పర్న్ శివారెడ్డి, వీరమల్ల సత్తయ్య సుర్కంటి చిన్న వెంకటరెడ్డి ఊదరి యాదయ్య మారుపాక ప్రభాకర్ గౌడ్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిన్నకొండూరూలో ఘనంగా భాజపా ఆవిర్భావ వేడుకలు

చౌటుప్పల్ ఏప్రిల్ 6 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో భాజపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ బూత్ అధ్యక్షులు గాదె రాజు, కొండూరు వికాస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ.. అంత్యోదయ స్ఫూర్తితో.. సుపరిపాలన లక్ష్యంగా.. జనసంఘ్ కాలం నుంచి నేటివరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను కార్యకర్తలు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాతరాజు సైదులు, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాయితి ముత్యాలు, మాజీ పార్టీ కోశాధికారి తెలుకుంట్ల శ్రీధర్,గ్రామ వార్డు సభ్యురాలి ఎరుకల కల్పన స్వామి, బీజేవైఎం నాయకులు వుర సృజన్,గడ్డం రాము, వుర సందీప్, చిదుగుల్ల బుచ్చయ్య,చెరుకు నరేష్, కాయితి నర్సింహా, ప్రసాదం శ్రీహరి, ప్రసాదం శివ, చీమకండ్ల మధు,చిలువేరు శివకుమార్, నూనె శ్రీకాంత్, ఎలుకరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గగన్ పహాడ్‌లో కాషాయ జెండా రెపరెపలు

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 06 ( వార్త వేదిక సూర్య ) :

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం గగన్ పహాడ్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, సామాన్య కార్యకర్తలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని కొనియాడారు. దేశభక్తి, సుశాసనం, మరియు పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలిగి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వాహకులు సురెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ

, డివిజన్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, జోగు రవి, అడికే మహేందర్, వెంకట్ రమణ గుప్తా, బొమ్మ రాజు నర్సింహా, జి. శ్రవణ్, హరి కిషన్,



రాజశేఖర్ రెడ్డి, బల్ల శ్రీనివాస్ యాదవ్, వల్లూరి శ్రీనివాస్, గూడూరు అంజి, జే.ఎం. శ్రీనివాస్, రామరావు, కొండల, జే విజయ్ కుమార్, మహేష్, చందర్ శేఖర్, సమ రాహుల్ రెడ్డి, పి. నందు, జే వినయ్ కుమార్, వి. నిఖిల్, ఎం. శివ, రాఘవేంద్ర రెడ్డి, అరుణ్ కుమార్, రాజ్ కుమార్, రామకృష్ణ, హర్ష, సాయి కుమార్, చరణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోండా డివిజన్లో ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 06(వార్త వేదిక సూర్య)

మోండా మార్కెట్ డివిజన్ శివాజినగర్, రెజిమెంటల్ బజార్, గ్యాస్మండి, పార్ట్ మార్కెట్, మోండా మార్కెట్, అంబేద్కర్ నగర్, ఈస్ట్ మారేడ్పల్లి, తదుపరి ప్రాంతాలలో ఘనంగా బీజేపీ పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ, సామాన్య కార్యకర్తలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని కొనియాడారు. దేశభక్తి, సుశాసనం, మరియు పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలిగి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామకృష్ణ, నర్సింగరావు, సత్యనారాయణ, వీరయ్య, పెద్ది అనిల్, శరత్, రాజు, సర్వేష్, డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, సుభాష్, రఘు, విశాల్, గణేష్, నర్సింగ్, రాహుల్, సంతోష్, గోవర్ధన్, ప్రశాంత్, శేఖర్, తిలక్, రాజేష్, లల్లు, మహిళ నాయకురాలు భాగ్య, సంగీత, చంద్రకళ, కావ్య, లక్ష్మీ, జ్యోతి, కోటమ్మ, రేఖ, తదితరులు పాల్గొన్నారు





# కిస్మత్పూర్ బస్తీ దవాఖానలో వైద్య సేవలపై నిర్లక్ష్యం

### -- ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న అధికారులపై ఆగ్రహం

### వారం రోజుల్లో హెల్త్ ఆఫీసర్ నియామకం లేకపోతే తీవ్ర ఆందోళన

### - ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ హెచ్చరిక

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 06 ( వార్త వేదిక సూర్య ) :




కిస్మత్పూర్ బస్తీ దవాఖానలో గత రెండు నెలలుగా హెల్త్ ఆఫీసర్ లేకపోవడం దారుణమని, ఇది ప్రజల ప్రాణాలతో ఆటలాడటమేనని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ ఆఫీసర్ వ్యక్తిగత కారణాలతో సెలవులో ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయంగా ఎవరినీ నియమించకపోవడం అధికారుల ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రోజూ అనేక మంది పేద ప్రజలు ఆరోగ్య సమస్యలతో దవాఖానకు వస్తున్నప్పటికీ, అక్కడ సరైన వైద్య సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎండలో పలుమార్లు ఆసుపత్రి చుట్టూ తిరిగి, చివరకు నిరాశతో వెనుదిరిగే పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వెంటనే కిస్మత్పూర్ బస్తీ దవాఖానలో హెల్త్ ఆఫీసర్‌ను నియమించడంతో పాటు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలను కల్పించాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఒకవేళ వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీ దవాఖాన ముందు భారీ స్థాయిలో ధర్నా నిర్వహించి, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.






# కార్యకర్తలే పార్టీకి బలం



### బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 06 ( వార్త వేదిక సూర్య ) :

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. 355వ బూత్ వద్ద బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీ ఇంచార్జ్ చేదం వెంకటరమణ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా బీజేపీ ఎదగడం వెనుక లక్షలాది మంది కార్యకర్తల కృషి, త్యాగాలు ఉన్నాయని కొనియాడారు. అంత్యోదయ సిద్ధాంతంతో పేదల సంక్షేమమే ధ్యేయంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో పార్లమెంట్ కన్వీనర్ నరగూడెం మల్లా రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఆఫీస్ సెక్రటరీ సబాదా విజయ్ కుమార్, సీనియర్ నాయకులు జోగి రవి, అడికే మహేందర్ రావుల భాస్కర్, బొమ్మరాజు నరసింహ, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, వినయ్ రెడ్డి, సంతోష్ గౌడ్, అడికే జనార్ధన్, బల్ల శ్రీనివాస్, శంకర్ రెడ్డి, వల్లూరి శ్రీనివాస్, గూడూరి అంజి, శ్రీకాంత్ రెడ్డి, రామారావు, చంద్రశేఖర్, పుస్తకాల నందు, జోగు శ్రీనివాస్, పాల్గొన్నారు.





# స్పీడ్ బ్రేకర్ అమర్చే ప్రదేశాలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ డా.హేమ సామల

సికింద్రాబాద్, ఏప్రిల్ 06(వార్త వేదిక సూర్య)

మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల రహదారి భద్రత కోసం ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, పాఠశాలల, సమీపాలు రద్దీ ప్రాంతాలను సందర్శించి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అనుకూల ప్రదేశాలను పరిశీలించారు. ప్రజల సూచనలను స్వీకరించి త్వరలోనే అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ మాధవి, ఎఈ వేణు బిఅర్ఎస్ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు

# మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

### విశ్వగురువుగా భారత్ నిలవడమే మోదీ లక్ష్యం: తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 06 ( వార్త వేదిక సూర్య )





భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం (స్థాపన దివస్) వేడుకలు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటేదాన్‌లోని పార్టీ కార్యాలయం, బాబు రెడ్డి నగర్ మరియు మైలార్‌దేవ్‌పల్లి విలేజ్‌లలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజారు అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన బలమైన పునాదులపై నిర్మితమైన బీజేపీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి, సమాజంలో చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందాలన్న 'అంత్యోదయ' లక్ష్యంతో పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ వంటి దిగ్గజాల మార్గదర్శనంలో, అమిత్ షా మరియు జేపీ నడ్డా నాయకత్వంలో పార్టీ అప్రతిహతంగా ఎదుగుతోందన్నారు. నేడు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు జరుగుతున్న మహా యజ్ఞంలో కార్యకర్తలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు, మద్దతుదారులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నరగూడెం మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, వినయ్ రెడ్డి, పాల్గొన్నారు.

# శంషాబాద్ మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

## రూ.7 లక్షల మేర సహాయం -- ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అందజేత



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 06 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు కే. చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా దాదాపు రూ.7 లక్షల విలువైన సహాయాన్ని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కవ్వగూడ: బి. యాదమ్మ -- రూ.12,000 కుక్కల శివయ్య -- రూ.13,000, డి. సుశీల -- రూ.60,000 బొర్ర యాదమ్మ -- రూ.56,000, వడ్ల శ్రీనివాస్ చారి -- రూ.18,000 కుక్కల నాగేష్ -- రూ.6,000 కాటి శమంత -- రూ.60,000, పాలమాకుల: హైమది బేగం -- రూ.11,500 కూడావత్ నేజి -- రూ.22,000, పెద్ద షాపూర్: ఆనేగౌని రవీందర్ -- రూ.60,000, బి. చంద్రశేఖర్ -- రూ.24,000, అల్లికోల్ తాండా: ఎం. దానోర్ బాబు -- రూ.13,500 కే. చన్యా నాయక్ -- రూ.60,000 నర్కూడా: తొంట మమత -- రూ.36,500 నీరటి పార్వతమ్మ -- రూ.20,000, సుల్తాన్పల్లి: నీరటి చంద్రకళ -- రూ.57,000 ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం కలిగించే పథకమని, అర్హులైన ప్రతి ఒక్కరు దీన్ని వినియోగించుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్, పార్టీ కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, నార్సింగి ఏఎంసీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, సర్పంచులు ప్రభాకర్ గౌడ్, బాలు ముదిరాజ్, రాజ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు ఇస్తారి, రమేష్ యాదవ్, సత్యానంద్, మల్లారెడ్డి, గణేష్ నాయక్, రవి నాయక్, రాము



## నార్సింగిలో ఘనంగా టైక్వాండో - కరాటే బెల్ట్స్ పంపిణీ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 06 ( వార్త వేదిక సూర్య ) :



నార్సింగిలో నిర్వహించిన టైక్వాండో, కరాటే బెల్ట్స్ పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంకిరాల సంతోష్ గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెల్ట్స్ అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు స్వీయరక్షణ నైపుణ్యాలు అలవర్చుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గత సంవత్సరం నుండి కిస్మత్పూర్ 122 డివిజన్, బండ్లగూడ జీహెచ్ఎంసీ పరిధిలో పిల్లలకు టైక్వాండో, కరాటే శిక్షణను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని, అలా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ, ధైర్యం పెంపొందుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులుపాల్గొన్నారు.

## తీగుళ్ళ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు - బెజ్జంకి రాజేష్

సికింద్రాబాద్, ఏప్రిల్ 06(వార్త వేదిక సూర్య)



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి రాజేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాక సాయి మాట్లాడుతూ.. మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, ఏప్రిల్ 06(వార్త వేదిక సూర్య)



నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవకై పనిచేస్తూ ఎప్పుడు ఎ ఆపదా వచ్చిన నేనున్నానంటూ మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు

# నీటి సమస్య పరిష్కారానికి కృషి



## సర్పంచ్ యుగేందర్ రెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 6 ( వార్త వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి పట్టణంలో వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తానని కొండమల్లేపల్లి సర్పంచ్ యుగేందర్ రెడ్డి అన్నారు. 8.9.10. వార్డులలో నీటి సమస్య ఉందని వార్డు నెంబర్లు సర్పంచి దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే తన సొంత నిధులతో వెంకటేశ్వర్ల కాలనీలో మూడు రోజుల క్రితం బోర్ వేయించి ఈరోజు నూతనంగా బోరుని ప్రారంభించారు సర్పంచ్ మాట్లాడుతూ కొండ మల్లేపల్లి పట్టణంలో ప్రజలు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు ఎక్కడ ఏ సమస్య ఉన్న గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి వెంటనే పరిష్కరిస్తానని అన్నారు ఇప్పటికి గ్రామపంచాయతీలో సుమారు 20 బోర్లు వరకు మరమ్మతులు చేశానని మరియు మూడు కొత్త బోర్లు ప్రారంభించడం జరిగిందని అన్నారు ఈ వేసవికాలంలో ముఖ్యంగా వాటర్ వీధి దీపాలు డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తాము అని సర్పంచి యుగంధర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మ వెంకటయ్య వార్డు నెంబర్స్ బిజిలి లింగం గంట మల్లేష్ వస్కుల శ్రీను కాలినివాసులు కొండ్రెడ్డి రమేష్ రాజు మహిళలు సర్పంచి యుగేందర్ రెడ్డి కి వార్డు నెంబర్స్కి కృతజ్ఞతలు తెలియజేశారు

## పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 6 (వార్తా వేదిక సూర్య )

కట్టంగూర్ మండలం లోని గంగదేవిగూడెం, చెర్వు అన్నారం, గార్లబాయిగూడెం, కురుమర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, సకాలంలో ధాన్యం కొనుగోలు చర్యలపై ఆయన హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి కై యువత ఉద్యమించాలి



## డ్రగ్స్, మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్ లను అరికట్టాలి

## డి రవి, పివైఎల్ రాష్ట్ర కోశాధికారి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 6 (వార్తా వేదిక సూర్య )

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో, డ్రగ్స్ మాదకద్రవ్యాలు, మద్యపానం, బెట్టింగ్ యాప్ లు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర కోశాధికారి డి రవి విమర్శించారు. నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్లో సోమవారం జరిగిన పివైఎల్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి, నేడు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్లో వేలకు వేల రూపాయలు ఫీజులు కట్టి కోచింగ్లు తీసుకుంటూ, పట్టణాలలో రూమ్ లు అద్దెకు తీసుకొని నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, మాదకద్రవ్యాల చలామణి రోజురోజుకు పెరిగిపోతుందని వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, నిఘా పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల మూలంగా యువత చెడు వ్యసనాల బారిన పడి నేరాలు, హత్యలు,అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. బెట్టింగ్ యాప్ ల మూలంగా అప్పుల పాలై యువత ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇలాంటి యాప్ లను వెంటనే నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్లను నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బి.వి. చారి, సభ్యులు బండారు వెంకన్న, గంగనబోయిన వీరాంజనేయులు, అనిల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## తీగుళ్ళ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు - పాక సాయి

సికింద్రాబాద్, ఏప్రిల్ 06(వార్త వేదిక సూర్య)

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు పాక సాయి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాక సాయి మాట్లాడుతూ.. మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు...

## శ్రీ శివ బైక్ మెకానిక్ మరియు కారు వాషింగ్ సెంటర్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి సభ్యులు పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ జాలే నరసింహారెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 6 ( వార్త వేదిక సూర్య ):-



సోమవారం నాడు దేవరకొండ మండలంలోని జిల్లపల్లి గ్రామానికి చెందిన పోతురాజు నిరంజన్ యాదవ్ హైదారాబాద్ లోని వనస్థలిపురం ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ శివ బైక్ మెకానిక్ మరియు కారు వాషింగ్ సెంటర్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రెబ్బన్ కట్ చేసి యజమానులకు శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో దేప శైలేందర్ రెడ్డి, ధనుష్, మరియు తదితరులు పాల్గొన్నారు

## "శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ, రథోత్సవ" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్


దేవరకొండ ఏప్రిల్ 6 ( వార్త వేదిక సూర్య):-



చింతపల్లి మండలం మదనాపురం గ్రామంలోని (సాగర్ రోడ్డు) కొలువైన లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు బ్రహ్మోత్సవ మరియు రథోత్సవ కార్యక్రమంలో భక్తులతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావ్

దేవరకొండ ఏప్రిల్ 6 ( వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోన్యాల గ్రామంలో రాత్రి బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా ధోనియాల గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత్ సైనిక్ దళ్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు మేదరి ప్రసాద్,అందుగుల సీతయ్య, కున్ రెడ్డి శ్రీను, అందుగుల లక్ష్మయ్య, దాసరి సత్యనారాయణ, ఇడమోని సైదులు, గుండాల శ్రీను, దాసరి కృష్ణ, తాళ్ళ గోపి,బాతుక రామకృష్ణ తదితరులు పాల్గొనడం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు



# రైతులకు ఇబ్బంది లేకుండా మద్దతు ధర ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్.**

**మిర్యాలగూడ పట్టణంలోని మహా తేజ రైస్ మిల్లు ఆకస్మికంగా తనిఖీ**



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 6 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలో రైతులు అమ్మే ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైస్ మిల్లు ఓనర్లను ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మహా తేజ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గన్ని బ్యాగుల నిల్వ గదులను బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకుని, కొనుగోలు చేయాలని మిల్లర్లకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు అందరూ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం రెండు నుండి మూడు రైస్ మిల్లులను అనుసంధానం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు కలిసికట్టుగా పనిచేసి, ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రామ్ పతి నాయక్, రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్ శ్రీరామ్, బాబి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కార్మిక పోరాటాలకు స్ఫూర్తి రణదివే

**కార్మిక వర్గంతో మమేకమైన నేత యర్రా శ్రీకాంత్**

**-- సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు**

ఖమ్మం: (వార్తా వేదిక సూర్య )



కార్మిక వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాటం సాగించిన రణదివే నేటి కార్మిక ఉద్యమాలకు చిరస్మరణీయ స్ఫూర్తి అని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు అన్నారు. సోమవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన రణదివే వర్ధంతి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలాచార్యులు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత కార్మిక ఉద్యమానికి పితామహుడిగా నిలిచిన రణదివే టెక్స్‌టైల్స్, రైల్వేలు, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులను ఏకం చేసి వారి హక్కుల సాధనకు కృషి చేశారని కొనియాడారు. కార్మికుల త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాల పరిరక్షణ, హక్కుల సాధన కోసం రణదివే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ కార్మిక వర్గంతో మమేకమై పనిచేసే నాయకుడని, ఆయన స్ఫూర్తితో నూతన తరం ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, దీూచీూ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, నాయకులు పెరుమాళ్లపల్లి మోహన్‌రావు, పి. రమ్య, ముదాం శ్రీనివాస్, వై. విక్రమ్, జిల్లా ఉపేందర్, ఎస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ప్రసాద్, కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం



**ప్రభుత్వ విప్ వేముల వీరేశం**

నల్గొండ టౌన్ ఏప్రిల్ 6 /వార్తా వేదిక సూర్య/

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల విద్యుత్ అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. సిరా చుక్కా, నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల విద్యుత్ అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.



**మండలాల వారీగా లోతైన సమీక్ష**

సమావేశంలో చిట్యాల, నార్కెట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, మరియు కేతేపల్లి మండలాలకు సంబంధించిన విద్యుత్ సరఫరా ప్రస్తుత పరిస్థితులు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, వినియోగదారుల నుండి అందుతున్న ఫిర్యాదులపై మండలాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలను నివారించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ, గృహ అవసరాలకు అంతరాయం కలగకుండా చూడాలని, పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి (మార్కెట్ చైర్మన్), విద్యుత్ శాఖకు చెందిన ఐజు, ౼ాఐజు, ౼ాజుజులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి



## ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 6 (వార్తా వేదిక సూర్య )

రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలలో యుద్ధ ప్రాతిపదికన టి- ఫైబర్ నెట్ వర్క్ ఏర్పాటు చేయడం పూర్తిచేయాలని అన్నారు. ఈ నెల 10న ఆయా శాఖలలో ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ,అందువల్ల సంబంధిత శాఖల అధికారులు వారి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈనెల 14న నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అవగాహన కల్పించేందుకుగాను విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని, అలాగే వివిధ పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ,ఉపాధి హామీ పథకాలపై ఈ వారంలో సోషల్ ఆడిట్ నిర్వహించాలని జెడ్పి సిఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు.



అన్ని ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ఫైళ్ళ నిర్వహణను ఈ- ఆఫీస్ ద్వారానే చేయాలని, ఇందుకు సంబంధించి తక్షణమే డిజిటల్ కీ తీసుకోవాలని, ప్రతి కార్యాలయ అధికారి ఫైల్ నిర్వహణకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు యూనిఫార్మ్ రానున్నందున మహిళా సంఘాలు, సెట్విన్ వంటి సంస్థల ద్వారా యూనిఫార్మ్ కుట్టించేందుకు సంసిద్ధంగా కావాలని మెప్మా పిడిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు సంబంధించిన కేసుల నివేదికలను తక్షణమే సమర్పించాలని అన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైనందున నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సామాగ్రి ముందే పంపిణీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, "ఓ ఆర్ ఎస్" పాకెట్లు ఉంచాలని, ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 61 ,ఇతర శాఖలకు 52 మొత్తం 113 ఫిర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డీఎఫ్ఓ రాజశేఖర్, దేవరకొండ , చండూర్ ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.




# ధాన్యం సేకరణలో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 99634 0 7064కు తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 6 (వార్తా వేదిక సూర్య )

2025- 26 రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 9963407064 నెంబర్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలుపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలకు గ్రేడ్ "ఏ" రకానికి 2389/- రూపాయలు, సాధారణ రకానికి 2369/- రూపాయల కనీసం మద్దతు ధరను ప్రకటించిందని, ఇదే కాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దాన్యంలో ఎలాంటి తాలు,తరుగు, తేమ వంటివి లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలతో పాటు, టార్పాలిన్లు, అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం అమ్మకంలో సమస్యలుంటే పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ కు ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన రైతులకు సూచించారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫోన్ నెంబర్లు అన్నింటిని రికార్డు రూపంలో నమోదు చేయాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే వెంటనే అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని, కంట్రోల్ రూమ్ లో 24 గంటలు విధులు నిర్వహించే విధంగా సిబ్బందికి విధులు కేటాయించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాంపతి తదితరులు ఉన్నారు.

# ఈ నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 6 (వార్తా వేదిక సూర్య )





మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సోమవారం లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనుల పురోగతిని సమీక్షించారు. పరిశీలన సందర్భంగా మిగిలి ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు మరియు డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇళ్లన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గృహ నిర్మాణం పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ వెంట ఉన్నారు.

# భాజపాతోనే పేదలకు న్యాయం




మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్తా వేదిక సూర్య): పేద పేద ప్రజా సమస్యలను పరిష్కరించడంలో భాజపాతోనే న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద భాజపా జెండాను ఆమె ఆవిష్కరించారు. 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిన భాజపా ప్రజా సమస్యల పరిష్కారాన్ని ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. గత 46 ఏళ్ల నుంచి ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భాజపా నేడు 15 కోట్లతో సభ్యత్వం మొదలై దేశంలో అతి శక్తివంతమైన పార్టీగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య , పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, పట్టణ సీనియర్ నాయకులు సజ్జనం మనోహర్,,ఎడ్ల రాము, రాధారపు మల్లేశం,గుంటి సతీష్, గొడుగు చంద్రమౌళి,మధు సోమేశ్వరి, వారాల సందీప్ తదితరులు పాల్గొన్నారు. దాచారంలో........ భాజపా 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దాచారం గ్రామంలో ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు చింతల నర్సిరెడ్డి భాజపా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీముడి తిరుమల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ మహేష్, స్థానిక నాయకులు అండెం సుధాకర్ రెడ్డి,చింతల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య






మహేశ్వరం ఏప్రిల్ 6 వార్త వేదిక సూర్య : పాత కక్షలు నేపథ్యంలో స్నేహితులే స్నేహితుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం వాదె-ఇ-సలేహీన్, షాహీన్ నగర్ కు చెందిన మహ్మద్ నసీర్ ( 22) ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తుంటాడు. ఈ నెల 5న రాత్రి 9 గంటలకు, అతని ఇంట్లో ఉండగా, అతని స్నేహితులు మహ్మద్ దస్తగిర్ , మహ్మద్ సుబానుద్దీన్ అతని వద్దకు వచ్చి, దావత్ చేసుకుందామని రావాలని చెప్పి, యాక్టివా వాహనంపై తీసుకెళ్లారు. 6న రాత్రి 12 గంటల సమయంలో, హబీబ్ హోటల్, వాదే-ఇ-సలేహీన్ మెయిన్ రోడ్ సమీపంలోని ఓపెన్ ప్లాట్‌లో మహ్మద్ నసీర్ ను కత్తులతో దారుణంగా పొడిచి చంపినట్లు అదే కాలనీకి చెందిన ఒక బాలుడు ఫిర్యాదుదారుడికి సమాచారం అందించాడు. వెంటనే ఫిర్యాదుదారు సంఘటనా స్థలానికి చేరుకుని జనం గుమిగూడారు. మృతుడు రక్తపు మడుగులో పడి ఉన్నాడు. సిమెంట్ ఇటుకతో కొట్టడం వల్ల తలకు బలమైన గాయాలతో పాటు, మృతుడి శరీరంపై అనేక కత్తిపోట్లు కనిపించాయి. మృతుడికి మెడ పొత్తికడుపుపై ఐదు నుండి ఆరు కత్తిపోట్లు ఉన్నాయి, విచక్షణ రహితంగా పొడిచి పొడిచి చంపినట్లు తెలుస్తుంది. మృతుడి స్నేహితులు మహ్మద్ దస్తగిర్, మహ్మద్ సుబానుద్దీన్, మహ్మద్ ఇలియాస్, మహ్మద్ నదీమ్ ఖాన్ అనే వ్యక్తులు సాధారణ ఉద్దేశ్యంతో మద్యం సేవించి, వ్యక్తిగత కక్షల కారణంగా మృతుడిపై దాడి చేసి విచక్షణా రహితంగా ఇటుకతో కొట్టి, కడుపులో మెడపై కత్తితో పొడిచి చంపినట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు. నిందితులపై చట్ట ప్రకారం అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రంథాలయ ఛైర్మెన్‌కు సన్మానం



మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్త వేదిక సూర్య ): ఇటీవల స్థానిక శాఖ గ్రంధాలయ ఛైర్మెన్ గా రెండోసారి బాధ్యతలు చేపట్టిన కోమటి మత్స్యగిరిని సోమవారం శ్రీ రామలింగేశ్వర ఆలయ కమి టీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఆ ఆలయ కమిటీ ఛైర్మెన్ గుండగోని రామచంద్రుగౌడ్ ఆలయ కమిటీ ప్రతినిధులు బయ్యని రాజు,బుర్ర కృష్ణ, బందెల రవి, లెంకల వేణు, శ్రీను,,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమేతరిగా చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్త వేదిక సూర్య ): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో పెద్ద మేతరిగా నడిమింటి చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ సభ్యులు బద్దుల చిట్టిబాబు, తొంట భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార కోలా మేతరిగా ఎర్రవెల్లి కిరణ్, సభ్యులుగా తొంట అబ్బులు, బోడ సోమ నర్సయ్య లుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.


# పెద్దమ్మ తండాలో గ్రీన్ హోమ్ భూముల వివాదం డి.ఎల్.పి.ఓ జోక్యం

**గ్రామపంచాయతీకి 10% భూమి రిజిస్ట్రేషన్‌కు ఆదేశాలు**




మహేశ్వరం ఏప్రిల్ 6 (వార్త వేదిక సూర్య): మహేశ్వరం మండలం పెద్దమ్మ తండా గ్రామంలో గ్రీన్ హోమ్ వెంచర్‌కు సంబంధించిన భూముల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత నెలలో 23వ తేదీన నేనావత్ రూప్ సింగ్ మరియు బాబు కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదు మేరకు డి.ఎల్.పి.ఓ గారు స్పందించి ఈరోజు గ్రామ పంచాయతీని సందర్శించారు.గ్రామంలో గ్రీన్ హోమ్ వెంచర్‌కు సంబంధించిన సుమారు 80 ఎకరాల భూమిలో 10 శాతం భూమి ఇప్పట వరకు గ్రామపంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ కాలేదని, ఆ భూములను విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయంపై స్పందించిన డి.ఎల్.పి.ఓ , గ్రామపంచాయతీ తక్షణమే తీర్మానం చేసి ఆ 10% భూమిని గ్రామపంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. దీనికి సంబంధించి తగిన ఆదేశాలు సంబంధిత అధికారులకు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ రవి నాయక్, ఉపసర్పంచ్ కృష్ణా నాయక్, సీనియర్ నాయకులు కృష్ణ బాబు, రేడియా గబ్రు, మంగేష్, గోపాల్ లోగేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీకి చెందాల్సిన భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారికంగా గ్రామపంచాయతీ ఆధీనంలో ఉండేలా చర్యలు తీసుకోవడం గ్రామానికి శుభ సూచకమని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు,

# పాఠశాలలో ప్రమాదం.. బాలుడికి గాయాలు





మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్త వేదిక సూర్య ): పాఠశాల అనేది పిల్లలకు భద్రత కల్పించాల్సిన ప్రదేశం. కానీ అదే ప్రదేశం ప్రమాదానికి కేంద్రంగా మారింది. అదే యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలో అలాంటి దుర్ఘటన చోటుచేసుకుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ఓ చిన్నారి ప్రాణాలకు ముప్పు తెచ్చింది. ప్రాథమిక పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణం పేరుతో బునాది తవ్వి, పనులను మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్లు గుంతలను అలాగే వదిలి వెళ్లిపోయారు.అలాహేవదిలేయడంతో పాఠశాల ఆవరణలో రాళ్ల కుప్పలు పేరుకొని పోయి ప్రమాదకరంగా మారింది.ఈ నిర్లక్ష్యానికి, విరామ సమయంలో ఆడుకుంటున్న ఒకటోవ తరగతి బాలుడు గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డాడు.ఘటనను గమనించిన ఉపాధ్యాయులు, స్థాని కులు వెంటనే స్పందించి బాలుడిని ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశా త్తూ ప్రాణాపాయం తప్పింది.పిల్లల ప్రాణా లంటే విలువ లేదా అంటూ కాంట్రాక్టర్లపై గ్రామస్తులు మండిపడుతున్నారు. పనులు ప్రారంభించి మధ్యలో వదిలేయడం, భద్రతా చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన వి ద్యార్థికి పూర్తిగా వైద్య ఖర్చులు భరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం ఇలానే కొనసాగితే మరింత పెద్ద ప్రమాదాలు తప్పవని వారు తెలిపారు. పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై అధికారుల పర్యవేక్షణ ఎక్కడుందని నిలదీస్తున్నా రు.ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తక్షణమే భద్రతా చర్యలు చేపట్టాలని,వెంటనే ప్రహరి గోడ పనులను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఈ విషయంపై ఎంఈఓ టి సత్యనారాయణ ను వివరణ కోరగా విరామ సమయంలో ఆడుకుంటూ వెళ్లి గోతిలో పడ్డాడని వెంటనే ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. 20 రోజులు పాఠశాలలో నిలిచిన పనులను పూర్తి చేస్తామన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**- మాటూరు గ్రామ సర్పంచ్ జన్నె సిద్దులు**





మోటకొండూరు, ఏప్రిల్ 06 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి జిల్లా మూటకొండూరు మండల పరిధిలోని మాటూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ంలో ప్రజాపాలన-ప్రగతి నివేదికలో భా గంగా గ్రామ సర్పంచ్ జన్నె సిద్ధులు, ఎం ఎల్ హెచ్ పి పార్వ తమ్మ , వార్డు సభ్యు లతో రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మాటూరు సర్పంచ్ జన్నె సిద్దులుగా మాట్లాడు తూ.లె ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలు. పేదలకు ఎంతో మేలు చేస్తాయని, గ్రామ ప్రజల ందరూ సద్వినియోగము చేసుకోవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. జీవనశైలిలో మార్పుల వల్ల బి.పి, షుగర్ క్యాన్సర్ వంటి అనేక రకమైన ఎన్. సి.డి వంటి వ్యాధులు వస్తున్నాయని మొదట గాను చూయించుకొని డాక్టర్ సలహా పాటించి మందులు వాడాలని, శారీరక వ్యాయామం అవసరమని ఎం ఎల్ హెచ్ పి శ్రీమతి పార్వతమ్మ ప్రజలను కోరారు. 82 మందికి బీపీ,షుగర్ పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సాయికుమార్ ,వార్డు సభ్యులు భాగ్యమ్మ ,విజయ, రమాదేవి, నరసింహులు, పరుశురాములు, వైద్య సిబ్బంది హెచ్ ఈ ఓ ఎస్ నరసింహ, శ్రీనివాస్, సిస్టర్ విజయ రాణి, ఆశా కార్యకర్తలు జయమ్మ, భార్గవి, సంతోషా రేణుక,కారోబార్ శ్రీకాంత్,శానిటేషన్ సిబ్బంది సత్తయ్య, జంగమ్మ ఎల్లమ్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో విద్యార్థులు రాణించాలి



మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్తా వేదిక సూర్య):క్రీడలలో విద్యా ర్థులు రాణించాలని కరాటే సీనియర్ మాస్టర్ అన్నెపు వెంకట్ అన్నా రు. ఈనెల 5న భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రశాంతి నికేతన్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన మోత్కూరు విద్యార్థిని విద్యార్థులు ఆయన అభినందించారు. గెలుపొందిన విజేతలను ఆయన సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 15 సంవత్సరాల లోపు అమ్మాయిల బ్లాక్ బెల్ట్ కట విభాగంలో నిమ్మల సాక్షి గోల్డ్ మెడల్ డి శివ ప్రసన్న సిల్వర్ మెడల్, 12 సంవత్సరాల లోపు అమ్మాయిల బ్లాక్ బెల్ట్ కట విభాగంలో ఎం అద్వైత, గోల్డ్ మెడల్, ఎన్ .సోనాక్షి సిల్వర్ మెడల్, ఏ సిరివెన్నెల బ్రాంజి మెడల్ సాధించారని తెలిపారు. 12 సంవత్సరాల లోపు బ్లాక్ అబ్బాయిల కట విభాగంలో కె శివకృష్ణ, గోల్డ్ మెడల్, పరువుల బెల్ట్ కట విభాగంలో ఏ ప్రేమ్ కుమార్ గోల్డ్ మెడల్, బ్లూ బెల్ట్ విభాగంలో ఏ రంజిత్ కుమార్ గోల్డ్ మెడల్ బ్లాక్ బెల్ట్ పార్కింగ్ విభాగంలో బి రేణుశ్రీ గోల్డ్ మెడల్ సాధించగా కటా విభాగంలో ఆర్ చరణ్ గోల్డ్ మెడల్ ఆర్ యశ్వంత్ బ్రాంజి మెడల్ సాధించినట్లు వెంకట్ వివరించారు.గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులక ఇండియా గ్రాండ్ మాస్టర్ పి. బాలరాజు, ఇన్స్పెక్టర్ కనుకు రాజు, పురుగుల శ్రీను, మచ్చేందర్, పులకరపు నిఖిల్ అభినందించారు.

# టెండర్ల రద్దు కోసం చేనేత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

**చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్**



మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్త వేదిక సూర్య ): టెండర్లు రద్దు చేసి టెస్కో నుండే గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఏక రూప దుస్తులు, దుప్పట్లు, టవల్స్ కొనుగోలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ 2026-27 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 105.54 కోట్ల రూపాయల ఆర్డర్ ను ప్రభుత్వ రంగ సంస్థ నైన టెస్కో కు ఇచ్చిందన్నారు. ఈ ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోని టెస్కోకు షాక్ ఇచ్చి ప్రైవేట్ వ్యక్తుల దగ్గర కొనుగోలు చేయుటకు విద్యా శాఖ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల ఉపాధిని ఊడగొట్టడమేనని అన్నారు. 393 చేనేత పారిశ్రామిక సహకార సంఘాలలో పని చేస్తున్న వేలాది చేనేత కార్మికుల పొట్ట కొట్టి నడి బజార్లో పడేయడమే. ప్రభుత్వ లక్ష్యమా తెలంగాణ చేనేత శాంతి కుమార్ ప్రశ్నించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల కోసమే పని చేయాలని, వారి ఉపాధి కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ టెస్కో నుండి కొనుగోలు చేయకుండా అడ్డదారిన ప్రవేశ పెట్టిన టెండర్ల విధానానికి వ్యతిరేకంగా చేనేత కార్మికులు భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు,రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదయ్య పాల్గొన్నారు.

# మహేశ్వరంలో అక్రమ నిర్మాణాలపై కొరడా

- మహేశ్వరంలో అక్రమ నిర్మాణాలను జెసిబితో కూల్చివేత
- సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలి లేకపోతే కఠిన చర్యలు
- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్







**మహేశ్వరం, ఏప్రిల్ 06, (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలో సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలి లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరంలో సోమవారం రోజున గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండా నూతనముగా గృహ నిర్మాణం చేపడుతున్న గృహ నిర్మాణ యజమానులకు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి అనుమతులు తీసుకొని నిర్మాణముల పట్టాలని తెలుపుతూ నోటీసు జారీ చేసి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేయాలని సూచనలు చేసి, మార్కింగ్ చేసిన తదుపరి కూడా సెట్ బ్యాక్ చేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండానే నూతన గృహ నిర్మాణాలు చేపడుతున్న వారి యొక్క గృహ నిర్మాణాలను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సుజాత,అక్రమ గృహ నిర్మాణాలను జేసీబీ ద్వారా కూల్చివేయడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో ఎవరైన నూతన గృహ నిర్మాణాలు చేపట్టదలచిన వారు తప్పకుండ గ్రామ పంచాయతీ అనుమతి పొంది, గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా సూచించిన కొలతల ప్రకారం రోడ్డు నుండి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేపట్టలని గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. సూచనలు పాటించని గృహ యజమానులపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి,కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి ,భవన కార్మిక సంఘం మండల అధ్యక్షులు జోరల శ్రీశైలం, మహేశ్వరం గ్రామ భవన కార్మిక సంఘం అధ్యక్షులు పెయ్యల రవి, ఉపాధ్యక్షులు ఖానపురం రాజు, సలేకుల పర్వతాలు,భవన కార్మిక సంఘం కార్యదర్శి స్వర్ణగంటి కన్నయ్య ,ఖానపురం చెన్నయ్య,కటికల శంకర్, ఆశనగారి నరసింహ,పంచాయతీ కార్యదర్శి సుజాత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ కమీషనర్ జన్మదిన వేడుకలు



**మోత్కూరు, ఏప్రిల్ 06( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ కోమటి మత్స్యగిరి, ఆలయ కమిటీ ప్రతినిధులు బయ్యని రాజు, పట్టూరి అంజయ్య, బుర్ర కృష్ణ, బందెల రవి, కారు పోతుల శ్రీనివాస్,లెంకలవేణు మున్సిపల్ సిబ్బంది శాంతికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాలలో రైతులకు అవగాహన సదస్సు



**వలిగొండ, ఏప్రిల్ 6 (వార్తా వేదిక సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామం రైతుల అవగాహన సదస్సు ఆధ్వర్యంలో రైతుల కోసం సోనం సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు మాట్లాడుతూ సోనం సీడ్స్ 111 అనే రకం సాగు చేసి మంచి ఫలితాలు సాధిస్తుంది. పంటలు ఒక్కరికి సుమారు 350 నుంచి 40 0 గింజలు వరకు వచ్చే అవకాశాలు ఉందని రైతులకు వివరించారు.రైతు విజయ నికి గుర్తించి కంపెనీ ప్రజాప్రతినిధులు ఏ ఎస్ ఎం సురేష్ ఆధ్వర్యంలో అతని శాలువ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సదస్సు శ్రీకృష్ణ ట్రేడర్స్ వలిగొండ డీలర్ వినోద్ గౌడ్ కంపెనీ ప్రజా ప్రతినిధులు, రైతులు,ఇతరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను అరికట్టాలని ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా



**మోత్కూరు, ఏప్రిల్ 06( వార్త వేదిక సూర్య ):** గ్రామాలలో బెల్ట్ షాపులు అరికట్టాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ముందు మహిళలతో కలిసి గ్రామాలలో బెల్ట్ షాపులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెలలో బెల్ట్ షాపులు ఉండటంవల్ల మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు అనిత, నర్సమ్మ, శోభ, ఉపేంద్ర, ధనమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి



**మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్తా వేదిక సూర్య):** బారాస ప్రభుత్వ హాయంలో రెండో విడతలో విడుదలై పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు మోత్కూరు, అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో కలెక్టర్ అనురాగ్ జయంతి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు నిధులలో అప్పటి ప్రభుత్వం 3 లక్షల రూపాయలు నిధులను విడుదల చేసిందని, ఈ పథకం క్రింద 10 లక్షలు రావాల్సి ఉండగా 3 లక్షలు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిందని మిగతా 7 లక్షలు కూడా కలిపి లబ్ధిదారులకు అందజేసే విధంగా కలెక్టర్ ను కోరగా ఈ డబ్బులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, దళిత బంధు లబ్ధిదారులు చెడిపల్లి రఘుపతి, బంగారయ్య, అంజయ్య, మహేందర్, కూరెళ్ళ రమేష్, బాలెంల నరేందర్, జిల్లా శివాజీ, జక్కులగిరి, ఇటికాల సుధాకర్, కూరెళ్ల మహేష్, నాగరాజు, రుద్రవల్లి గణేష్,బండి వెంకన్న ,సూరారం రాజు,రమేష్, ఎల్లయ్య,ఆనంద్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు పొందిన అచ్చయ్య



**వలిగొండ:ఏప్రిల్ 6(వార్తా వేదిక సూర్య)** డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి ఉత్సవాల సందర్భంగా దళితులకు సేవలు అందించిన వారికి దళిత రత్న అవార్డులు ప్రధాన ఉత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ చేతుల మీదుగా అవార్డులను హైదరాబాద్ రవీంద్ర భారతి లో అవార్డుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. అవార్డు అందుకున్న వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామ వాస్తవ్యులు చిన్నపాక అచ్చయ్య ను శాలువతో సన్మానించి అవార్డు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వల్ల నాకు ఎంతోసంతోషంగా ఉంది అని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారు..!

**మోత్కూరు, ఏప్రిల్ 06 (వార్తా వేదిక సూర్య );** యాసంగి సీజన్ ఆయకట్టు ప్రాంతాలలో సాగు చేస్తున్న వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. వరి కోతలు మొదలుపెట్టి 15 రోజులు కావొస్తున్నప్పటికీ తరుగుతున్న దొడ్డురకంగా ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలలో ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ప్రైవేట్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఆలస్యం చేయడం వల్ల ఇదే అదునుగా దళారులు రైతులను మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. రైతులు పండించిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు కల్పిస్తుందని ఎంతో ఆశగా ఉన్నా రైతులకు నిరాశే మిలిగే అవకాశం కనిపిస్తుంది.


### ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- గౌరు శ్రీనివాస్ గుప్తా, బిజెపి జిల్లా నాయకులు**



యాసంగి వరికోత పంటలు మొదలై 20 రోజులు కావొస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడం వల్ల ఆరుగాలం శ్రమించిన రైతుకు మద్దతు ధరలను పొందలేక ప్రైవేట్ కొనుగోలు కేంద్రాలను అశ్రయించవలసి పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి.

## స్మశాన వాటిక సమస్యల వేదిక. గదులకు తాళాలు ఇబ్బందులు పడుతున్న మహిళలు



**వలిగొండ, ఏప్రిల్ 6(వార్తా వేదిక సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో స్మశాన వాటికలో కట్టిన గదులు నిరుపయోగంగా మారాయి. స్మశాన వాటికలను పట్టించుకునే నాధుడే లేడని సిపిఎం మండల నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటికలో మహిళలకు పురుషులకు వేరువేరుగా గదులు నిర్మించినప్పటికీ వాటిలో ఎలాంటి వసతులు లేక కనీసం మంచినీరు, ట్యాంక్ లేక మహిళలు ఆరు బయటనే స్నానాలు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కో గ్రామంలో రూ. 12.50 లక్షలతో నిర్మించిన వైకుంఠ ధామాలు గ్రామంలో అలంకారప్రాయంగా మారాయని అన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ వసతులు కల్పించలేకపోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా లేదా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా చెప్పాలని వారు డిమాండ్ చేశారు. గదులపై వాటర్ ట్యాంక్ నిర్మించకపోవడం, గదులకు తాళం వేసి ఉంచడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సోమవారం పాలకూర్ల వెంకటేశం దశదినకర్మలో పాల్గొని ఆంజనేయులు మాట్లాడుతూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిచో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**